క్లుప్తంగా

వైఎస్సార్ వర్ధంతి సభకు హాజరు కావాలి

తాళ్లూరు: మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మంగళవారం జరగనున్న దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఉదయం 10 గంటలకు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

యర్రగొండపాలెం: దివంగత నేత, సంక్షేమ సారథి వైఎస్సార్ వర్ధంతిని మంగళవారం నియోజకవర్గంలో ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించాలన్నారు. ఈ సందర్భంగా అన్నదానం, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. యర్రగొండపాలెంలో ఉదయం 10 గంటలకు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏకుల ముసలారెడ్డి తెలిపారు. వైఎస్సార్‌కు నివాళులర్పించే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

కురిచేడు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు కురిచేడు బస్టాండ్ సెంటర్‌లో, ఎస్సీ పాలెంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాలకు, దొనకొండ బస్టాండ్ సెంటర్, చందవరం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు ఆయా మండలాల కన్వీనర్లు కాకర్ల కృష్ణారెడ్డి, యన్నాబత్తుల వెంకటసుబ్బయ్య, జెడ్పీటీసీ నుసుం నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి కురిచేడు, దొనకొండ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం స్వీట్లు, పులిహోరా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

తాళ్లూరు మండలాన్ని ప్రకాశంలోనే కొనసాగించాలి

తాళ్లూరు: మండలాన్ని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు కైపు అశోక్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కొర్రపాటి విష్ణు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో కోరారు. మండల వాసులకు రోజువారి అవసరాలతో పాటు అత్యవసరంగా పనుల రీత్యా వాహన సదుపాయం ఉండటంతో సులభంగా జిల్లా కేంద్రం ఒంగోలుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. మండలాన్ని మార్కాపురం జిల్లాలో కలిపితే వందల కిలో మీటర్ల ప్రయాణంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఎప్పటిలాగే తాళ్లూరు మండలం ప్రకాశం జిల్లాలోనే కొనసాగేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఆధార్ సేవలు వినియోగించుకోవాలి

పుల్లలచెరువు: పుల్లలచెరువు సచివాలయం-1లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మరియదాసు సూచించారు. సోమవారం ఆయన సచివాలయాన్ని తనిఖీ చేసి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఆధార్ కార్డులో తప్పులు ఉన్నా, పుట్టిన తేదీలో మార్పులు చేయాలన్నా, అడ్రస్‌లు సరిచేయాలన్నా ఆధార్ కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

ఆ రోడ్డు గోతులమయం

పుల్లలచెరువు: మండల కేంద్రం పుల్లలచెరువు నుంచి యర్రగొండపాలెం వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిలో కవలకుంట్ల వద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులకు అసౌకర్యంగా ఉంది. చిన్న వర్షం కురిసినా నీరు చేరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి మొత్తం అక్కడ అక్కడా చిన్న చిన్న రిపేర్లు చేసినా కవలకుంట్లలో వదిలేశారు. అక్కడ గుంతలు ఎక్కువ ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతానికి చేరగానే ప్రయాణికులు గుంతల్లో పడి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని రుతున్నారు.



కవలకుంట్ల వద్ద గుంతల రోడ్డు

పింఛన్‌దారులకు కష్టాలు



పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో సత్యం

తాళ్లూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి వృద్ధులు, వికలాంగులకు ఎటువంటికి ఇబ్బంది కలగకుండా ఇంటింటికీ పెన్షన్ అందించి ప్రజల మన్ననలను పొందింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంటింటి పెన్షన్ పథకాన్ని రద్దు చేయడంతో అర్హులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం అర్హులు ఆ నాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గుర్తు చేసుకుంటున్నారు. జగన్ పాలనకు ముందు పెన్షన్ కోసం పంచాయతీ కార్యాలయాల వద్ద పడి గాపులు కాయాల్సి వచ్చిందని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన ఇంటింటి పెన్షన్ చాలా విలువైందని ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. మండలంలో తొలిరోజు 91 శాతం పెన్షన్ పంపిణీ చేశామని, మిగిలిన 9 శాతం పెన్షన్ లబ్ధిదారులు సుదూర ప్రాంతాల్లో ఉన్నారని, 100 శాతం పంపిణీ మంగళవారంతో పూర్తి చేస్తామని ఎంపీడీవో సానికొమ్ము సత్యం వివరించారు.

ఘనంగా తెలుగుభాష వారోత్సవాలు

త్రిపురాంతకం: తెలుగుభాష వారోత్సవాలను స్థానిక జెడ్పీ హైస్కూల్ వెల్లంపల్లిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులచే అష్టావధానం నిర్వహించారు. తెలుగుభాష విశిష్టతను ప్రధానోపాధ్యాయురాలు గోపవనిత వివరించారు. తెలుగు ఉపాధ్యాయులు వేణుగోపాల్, రామ్‌మోహన్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



తెలుగు ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దర్శిలో సీఐటీయూ జిల్లా మహాసభలు

దర్శి: సీఐటీయూ జిల్లా 13వ మహాసభలు దర్శిలో నవంబర్ 7,8,9 తేదీల్లో జరగనున్నాయని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ముండ్లమూరు మండల నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లా మహాసభలు దర్శిలో మొదటి సారిగా జరుగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలను మోదీ ప్రభుత్వం మరింత వేగవంతం చేసిందని మండిపడ్డారు. ప్రజల సంపదైన ప్రకృతి వనరులు, ఖనిజ సంపదతో పాటు ప్రభుత్వరంగ సంస్థలైన బ్యాంకులు, ఎల్ఐసీ, రైల్వే, టెలికాం, పోస్టల్, విమానాశ్రయాలు, పోర్టులు, బొగ్గు, రక్షణ, విద్యుత్, ఉక్కు పరిశ్రమలను కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీ తదితర కంపెనీలకు కారు చౌకగా బీజేపీ ప్రభుత్వం కట్టబెడుతోందన్నారు. బ్రిటీష్ కాలం నుంచి కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి యజమానుల దోపిడీకి తలుపులు బార్లా తెరిచిందని మండిపడ్డారు. ఉపాధ్యక్షుడు జీవీ కొండారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ నూతన వ్యవసాయ చట్టాలతో రైతులను వ్యవసాయం నుంచి గెంటేస్తున్నారని, గిట్టుబాటు ధర రావడం లేదని, ఉపాధి హామీకి నిధుల్లో కోతపెట్టి నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంట్ చార్జీలు, సెల్ బిల్లుల పెంపుతో రోజురోజుకూ ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంపద, హక్కుల పరిరక్షణ కోసం, భారాల పెంపునకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజల మధ్య మతం, కులం, భాష, సంస్కృతి, ప్రాంతం పేరుతో విద్వేషాలను రెచ్చగొట్టి కేంద్ర ప్రభుత్వం చీలికలు తెచ్చి పోరాటాలను నిర్వీర్యం చేస్తోందని దుయ్యబట్టారు. క్లాప్‌మిత్ర, గోపాలమిత్ర, ప్రకృతి వ్యవసాయం, మధ్యాహ్న భోజన పథకం, చిరుద్యోగుల వేతనబకాయిలు చెల్లించాలని, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్, హమాలీ, బిల్డింగ్, వీధివ్యాపారులు, ఇతర అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, 12వ పీఆర్సీ కమిషన్ వేయాలని, ఐఆర్ ప్రకటించాలని, డీఏ లు, పెండింగ్ బకాయిలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ అనేక పోరాటాలు చేశామన్నారు. జిల్లాలో గ్రానైట్, పలకలు, ఆక్వా, పొగాకు, చిన్న తరహా పరిశ్రమలను కాపాడాలని, దొనకొండ, కారిడార్, కనిగిరి నిమ్జ్ పరిశ్రమలు స్థాపించి ప్రజలకు ఉపాధి చూపించాలని కోరారు. సమావేశంలో దొనకొండ, తాళ్లూరు, కురిచేడు, ముండ్లమూరు మండల నాయకులు తాండవ రంగారావు, చిరుపల్లి అంజయ్య, బోడపాటి హనుమంతురావు, ఆర్.రామ్ కోటిరెడ్డి, ఉప్పు నారాయణ, షేక్ కాలేబాషా, గరిన్నపూడి జాన్ సామ్యేల్, డీవైఎఫ్ఐ నాయకులు కేవీ పిచ్చయ్య, రైతు సంఘ నాయకులు సందు వెంకటేశ్వరరావు, పంటా ఏడుకొండలు, జి.వెంకటేశ్వర్లు, మీరావలి, రాజారమేష్, కోలా కిరణ్‌కుమార్, మహిళా నాయకులు తాండవ లక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీల నియామకం



యర్రగొండపాలెం:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ గ్రామ కమిటీలను ఆ పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం విడుదల చేసింది.

యర్రగొండపాలెం మండలం..

మండలంలోని బోయలపల్లి గ్రామ అధ్యక్షుడిగా పత్తి ఆత్మరాములు, జనరల్ సెక్రటరీలుగా కొచ్చర్ల రఘుబాబు, దగ్గినేని నారాయణ, పాలడుగు ఆంజనేయులు, కొమ్ము తిరుమలయ్య, సెక్రటరీలుగా కొమ్ము త్రిపురయ్య, ఉర్రి హనుమంతురావు, అందుగుల పెద్ద దానమయ్య, కామేపల్లి వెంకటేశ్వర్లు, గంగపాలెం ప్రెసిడెంట్‌గా ఆవుల బాల కోటయ్య, జనరల్ సెక్రటరీలుగా ఎస్.వెంకట కోటేశ్వరరావు, డి.సైదులు, బి.చిన్న వెంకటేశ్వర్లు, ఐ.సాంబయ్య, సెక్రటరీలుగా ఎం.కోటనాయక్, పి.పెద్దకోటయ్య, యూ.శరభయ్య, కె.అశోక్ కుమార్, గురిజేపల్లి ప్రెసిండెంట్‌గా కె.సుబ్బారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా వి.రామిరెడ్డి, కె.కోటిరెడ్డి, వి.వెంకటేశ్వరరెడ్డి, కె.కాశిరెడ్డి, సెక్రటరీలుగా ఎం.వెంకటేశ్వర్లు, జి.చిన్నవెంకటేశ్వర్లు, వి.కోటయ్య, జి.దావీదు, గుర్రపుశాల గ్రామ ప్రెసిడెంట్‌గా ఎల్.శేషిరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా వై.గాలయ్య, ఎ.వెంకటేశ్వరరెడ్డి, పి.బాలకాశయ్య, జి.గురవయ్య, సెక్రటరీలుగా డి.శేఖర్‌బాబు, ఎం.ఇజ్రాయేలు, బి.కాటమయ్య, డి.పెద్ద చందానాయకులు ఎన్నికయ్యారు. కాశీకుంట గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్‌గా ఆర్.లక్ష్మానాయక్, జనరల్ సెక్రటరీలుగా వి.బాలునాయక్, ఆర్.స్వామినాయక్, డి.హరిబాబు నాయక్, ఎం.వెంకటేశ్వర్లు నాయక్, సెక్రటరీలుగా పి.శ్రీనునాయక్, ఎం.నాగేశ్వరరావు నాయక్, జె.తసీల్‌నాయక్, ఆర్.బాలునాయక్, మొగుళ్లపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా కె.వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బి.యోగయ్య, డి.గూడుసాబ్, కె.ముసలయ్య, సి.రామకోటయ్య, సెక్రటరీలుగా సి.వెంకటరెడ్డి, టి.యల్లం రాజు, ఎ.నడిపి గాలయ్య, బి.ఇజ్రాయేల్, పాలుట్ల గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.అంజినాయక్, జనరల్ సెక్రటరీలుగా జె.నాగుల నాయక్, జె.బాలునాయక్, కె.బయ్యన్న, కె.బుజ్జినాయక్, సెక్రటరీలుగా డి.జగ్గానాయక్, కె.వెంకటేశ్వరరావు, డి.బాలునాయక్, కె.వెంకటేశ్వర్లు నాయక్, వాదంపల్లి ప్రెసిడెంట్‌గా కె.రాజయ్య, జనరల్ సెక్రటరీలుగా జె.చెన్నయ్య, ఎం.వెంకటేశ్వర్లు, డి.బాషా, టి.వెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా ఎం.శ్రీను, ఎస్.నారాయణ, ఎం.చిన్న ఆంజనేయులు, డి.నరేష్, వెంకటాద్రిపాలెం ప్రెసిడెంట్‌గా జి.శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీలుగా పి.ప్రసన్న, ఎస్.పవన్‌కుమార్, ఎ.వెంకటేశ్వర్లు, పి.రాంబాబు, సెక్రటరీలుగా పి.కోటానాయక్, ఎ.బాలక్రిష్ణ, ఎం.బాల గురవయ్య, ఎం.బయన్నలను నియమించారు.

పుల్లలచెరువు మండలం..

మండలంలోని గంగవరం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎం.శ్రీను, జనరల్ సెక్రటరీలుగా పి.వీరాంజనేయులు, కె.మరియబాబు, ఎస్.శివాంజిరెడ్డి, డి.నాసరయ్య, సెక్రటరీలుగా డి.పెద్ద హుస్సేన్, ఎం.నారసింహారావు, జి.ఆవులయ్య, పి.కోటయ్య, గారపెంట గ్రామ ప్రెసిడెంట్‌గా వై.వీరయ్య, జనరల్ సెక్రటరీలుగా టి.వెంకయ్య, యూ.పోతురాజు, టి.కృష్ణయ్య, టి.వెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా బి.కొండయ్య, టి.ఆంజయ్య, వై.పిన్నయ్య, యూ.ఈదయ్య, కవలకుంట్ల గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.వీరవెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎన్.వెంకటరామిరెడ్డి, వి.నవయ్య, జి.ఆంజనేయులు, ఎం.పెద్దవెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా ఎస్.ముసలారెడ్డి, వి.గురవయ్య, ఎస్.కృష్ణారెడ్డి, ఎస్.బాలవెంకటరెడ్డి, కొమరోలు గ్రామ ప్రెసిడెంట్‌గా ఎం.లింగారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా పి.ఆదినారాయణ, కె.వెంకటరెడ్డి, ఒ.గురుమూర్తి, ఎం.చిన్నమంత్రూనాయక్, సెక్రటరీలుగా ఆర్.బాలునాయక్, జి.నాగేశ్వరరావు, కె.గాలయ్య, పి.ఆదెయ్య, మల్లపాలెం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎం.నారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎం.శివారెడ్డి, ఆర్.లక్ష్మానాయక్, ఎస్.శ్రీను, జి.మరియబాబు, సెక్రటరీలుగా ఎ.శ్రీనివాసరెడ్డి, వి.శ్రీనునాయక్, ఎస్.వెంకటరెడ్డి, ఎ.సుబ్బయ్య, మానేపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా కె.వెలుగొండ వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా కె.అంజిరెడ్డి, టి.వెంకటేశ్వరరెడ్డి, టి.రమణారెడ్డి, టి.వెలుగొండారెడ్డి, సెక్రటరీలుగా బి.సంతోష్, బి.అంకారావు, కె.సామియేలు, కె.శ్రీమను, మర్రివేముల గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.వెంకటరావు, జనరల్ సెక్రటరీలుగా బి.వెంకయ్య, ఎం.వెంకట్రావ్, బి.మహేష్, పి.వీరబ్రహ్మం, సెక్రటరీలుగా ఆర్.సుబ్బయ్య, కె.పెద్దకొండయ్య, సి.శ్రీను, బి.యోనా, ఎం.వెంకట రామయ్య, ముటుకుల గ్రామ ప్రెసిడెంట్‌గా జి.బ్రహ్మయ్య, జనరల్ సెక్రటరీలుగా బి.పూర్ణచంద్రరావు, పి.వెంకటకోటయ్య, బి.మరియబాబు, ఎస్.ఆవులయ్య, టి.పెద్దశ్రీను, సి.కోటేశ్, జి.లాభాను, ఎం.జాకోబు, నరజాముల తండా గ్రామ ప్రెసిడెంట్‌గా డి.పూరునాయక్, జనరల్ సెక్రటరీలుగా ఆర్.నాగార్జున నాయక్, కె.కృష్ణానాయక్, డి.రాములునాయక్, ఆర్.శ్రీను నాయక్, పి.మంత్రూనాయక్, కె.మంత్రూనాయక్, వి.వస్తంనాయక్, ఆర్.హనుమంత నాయక్, నాయుడుపాలెం గ్రామ ప్రెసిడెంట్‌గా టి.వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎ.కాశిరెడ్డి, ఎస్.సుబ్బారెడ్డి, ఎం.గురవయ్య, జి.దావీదు, సెక్రటరీలుగా ఎస్.విజయబాబు, కె.మస్తాన్, ఎస్.బాలవీరారెడ్డి, ఎస్.మార్క్, పెద్ద పీఆర్సీ తండా గ్రామ ప్రెసిడెంట్‌గా ఎం.ముడవ మంత్రూనాయక్, జనరల్ సెక్రటరీలుగా డి.రమణ నాయక్, ఆర్.మంత్రూనాయక్, ఆర్.బద్దునాయక్, డి.కొండానాయక్, ఆర్.నాగేనాయక్, డి.మంత్రూనాయక్, బి.శివనాయక్, డి.చిన్న బాలునాయక్, పిడికిటివానిపల్లె గ్రామ ప్రెసిడెంట్‌గా పి.సోమయ్య, జనరల్ సెక్రటరీలుగా ఎస్.శివారెడ్డి, జి.చిన్నచెన్నయ్య, ఆర్.వెంకటనారాయణ, వై.వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వరరెడ్డి, ఎస్.పెద్దరామిరెడ్డి, టి.కోటేశ్వరరావు, పి.రామయ్య, శతకోడు గ్రామ ప్రెసిడెంట్‌గా వై.ఏడుకొండలు, జనరల్ సెక్రటరీలుగా జి.రామాంజిరెడ్డి, ఎ.పెద్దరంగయ్య, బొజ్జ దందయ్య, కె.శ్రీను, సెక్రటరీలుగా పి.వెంకటనరసయ్య, పి.కోటేశ్, ఎ.వెంకయ్య, బి.శ్రీను, సుద్దకురువ తండా గ్రామ ప్రెసిడెంట్‌గా ఆర్.బాలునాయక్, జనరల్ సెక్రటరీలుగా బి.ఈశ్వరనాయక్, బి.రాంబాబు నాయక్, ఆర్.శివానాయక్, ఆర్.రాములునాయక్, ఎం.వాగ్యానాయక్, ఆర్.బుజ్జినాయక్, బి.చిన్నపోలు నాయక్, బి.శోభానాయక్, బి.అంజినాయక్, యండ్రపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా బి.పిచ్చయ్య, జనరల్ సెక్రటరీలుగా బి.సుబ్బారావు, ఎ.స్టీవెన్‌బాబు, సి.కొండయ్య, జి.అంజి, సెక్రటరీలుగా కె.ఏసురత్నం, కె.ఆదినారాయణ, ఎస్.చిన్నవెంకటరెడ్డి, షేక్ వలి నియమితులయ్యారు.



బెల్లంకొండవారిపాలెంలో వినాయక ఊరేగింపు చేస్తున్న చిన్నారులు



దర్శి: ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యుద్దీపాల ర్యాలీ

ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

తాళ్లూరు: మండలంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా కమిటీ సభ్యులు మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలిస్తున్నారు. తూర్పుగంగవరం పడమటి బజార్ బూచేపల్లి యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహం వద్ద యువకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి సోమవారం అన్నదానం ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో రెండు రోజులుగా ట్రాక్టర్లపై వినాయక విగ్రహాలు ఉంచి డీజే, తప్పెట్లు, సన్నాయి, డ్రమ్‌లతో ఊరేగించారు. సమీపంలోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు. బెల్లంకొండవారిపాలెం ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

దొనకొండ (కురిచేడు): మండలంలోని ఇండ్లచెరువులో యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గణనాథుల నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. యాదవులు కలిసి మెలిసి సోదర భావంతో గణనాథుల విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన కూరేటి శ్రీను ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. యువకులు భజంత్రీలతో గులాంలు చల్లుకుంటూ డీజే ఏర్పాటు చేసుకుని నృత్యాలు చేస్తూ గణనాథులను సాగర్ కాలువలో నిమజ్జనానికి తరలించారు. యాదవ సంఘం ఏర్పాటు చేసిన వినాయక లడ్డూ రూ.27 వేలకు పాతకోట దివాకర్‌రెడ్డి కైవసం చేసుకున్నారు. కూరేటి శ్రీను ఏర్పాటు చేసిన లడ్డూను పిల్లి వెంకటేశ్వర్లు రూ.7 వేలకు కైవసం చేసుకున్నారు. నిమజ్జనం సందర్భంగా భోజనం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో యువకులు, మహిళలు పాల్గొన్నారు.

దర్శి: మండలంలో గణేష్ నిమజ్జత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్తపాలెంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హాజరయ్యారు. వినాయకునికి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. వినాయకుడిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న ట్రాక్టర్‌ను బూచేపల్లి వెంకాయమ్మ స్వయంగా తోలి భక్తులను ఉత్సాహ పరిచారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపులో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



దర్శి: వినాయకుని ఊరేగింపులో ట్రాక్టర్ నడుపుతున్న బూచేపల్లి వెంకాయమ్మ



దొనకొండ: ఇండ్లచెరువులో..



తూర్పుగంగవరం పడమటి బజార్‌లో బూచేపల్లి యూత్..

విధుల్లో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి



డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న షేక్షావలి

పెద్దదోర్నాల: విధి నిర్వహణలో డ్రైవర్లు అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగం టీఎస్‌టీయూసీ యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షుడు, సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు షేక్ షేక్షావలి పేర్కొన్నారు. డ్రైవర్స్ డేను పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రైవర్లను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు, రాజకీయ నాయకులకు డ్రైవర్లు ఎంతో నమ్మకస్తులన్నారు. అటువంటి డ్రైవర్లకు సమాజంలో గుర్తింపు లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు యంత్రాంగం నడవాలంటే డ్రైవర్లు ఎంతో అవసరమన్నారు. దీంతో పాటు డ్రైవర్లు ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఒక వాహనంలో ప్రయాణించేటప్పుడు ఆ వాహనంలోని అందరి ప్రాణాలకు మనం బాధ్యులుగా ఉన్నామన్న విషయాన్ని మరవకూడదన్నారు. ఆయన యూనియన్ సభ్యులకు పలు సూచనలు చేశారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పని సరిగా దగ్గర పెట్టుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా ఉండాలని, లేదంటే అధికారుల తనిఖీలు నిర్వహించి భారీ జరిమానాలు విధించే అవకాశం ఉందన్నారు. సెల్‌ఫోన్‌లు మాట్లాడుతూ వాహనాలు నడపటం నేరమన్నారు. అతివేగం అనర్థదాయకమన్నారు. కార్యక్రమంలో మండల డ్రైవర్లు పాల్గొన్నారు. యూనియన్ సభ్యులు డ్రైవర్స్ డేను పురస్కరించుకుని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.